గురువారం 18-7-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 397, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616

email: mundadugu111@gmail.com



## యువతితో బస్ కండక్టర్ అసభ్య ప్రవర్తన

మిగతా 2లో



## పోలీస్ స్టేషన్‌లో తల్లికి నిప్పంటించిన కొడుకు

మిగతా 2లో



## ఇన్‌స్టాగ్రామ్‌లో భర్తకు విడాకులు

మిగతా 4లో



## ఆధార్ నంబర్‌తో డబ్బులు కాజేస్తున్నారు

మిగతా 4లో



# సైబర్ భద్రత విషయంలో ఇవి పాటించండి

**అధికారులకు ప్రధాని మోడీ సూచన ▪ బ్యూరోక్రాట్లకు కేబినెట్ సెక్రటరీ ఆదేశాలు**

ముందడుగు జాతీయం: ప్రస్తుత సమాజంలో నిత్యం హ్యాకింగ్, సైబర్ మోసాలు, వైరస్ దాడులు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ అధికారులకు ఓ సూచన చేశారు. పని పూర్తయిన వెంటనే సిస్టమ్స్ లాగౌట్ చేయాలని చెప్పినట్లు ఓ జాతీయ మీడియా కథనం వెల్లడించింది.

రోజు పని పూర్తయిన వెంటనే మీ సిస్టమ్స్ లాగౌట్ చేస్తారా..? నేను చేస్తాను. సైబర్ భద్రత విషయంలో ఇది చాలా ముఖ్యం" అని మోడీ హెచ్చరించారు. రోజు చివర్లో అన్ని సిస్టమ్స్ లాగౌట్ అయ్యాయా..?లేదా..? చూసుకొనే పనిని ప్రతీ ఆఫీస్‌లో ఒక వ్యక్తికి అప్పగించాలంటూ సూచించారు. ఇంటికి వెళ్లేప్పుడు తన సిస్టమ్‌ను తానే లాగౌట్ చేసుకుంటానని చెప్పారు. వాటిని ఓపెన్ చేసి ఉంచటం వల్ల సైబర్ దాడుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని అధికారులతో అన్నారు. ఇటీవల సీనియర్ బ్యూరోక్రాట్లతో జరిగిన సమావేశంలో ప్రధాని ఈ హెచ్చరికలు చేశారు. ఈ మార్చిలో ప్రధాని మోదీతో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ 'చాయ్ పే చర్చ'లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా తాను గేట్స్‌తో సైబర్ భద్రత గురించి చర్చించినట్లు చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ వ్యవస్థలు సైబర్ దాడులకు గురైన నేపథ్యంలో సైబర్ భద్రత కేంద్ర ప్రభుత్వానికి కీలకాంశంగా మారింది. ఇక ఈ సమావేశం అనంతరం కేబినెట్ సెక్రటరీ ఆ దిశగా బ్యూరోక్రాట్లకు రాతపూర్వక ఆదేశాలు ఇచ్చారు.

## రాగల ఐదు రోజుల్లో తెలంగాణలో భారీ వర్షాలు

వివరాలు 2లో

## నిరుద్యోగులకు నెల నెలా ఆర్థిక సాయం

- లాడ్లా భాయ్ యోజన పేరుతో సరికొత్త పథకం
- మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రకటన

వివరాలు 2లో



## ఈ దేశంలో హవాయ్ చెప్పుల ధర అక్షరాల లక్ష రూపాయలు

వివరాలు 2లో

## 2000 ఉద్యోగాలకు 25 వేల నిరుద్యోగులు

**నెలకు రూ.20 వేల జీతానికి క్యూ కట్టిన పీజీలు**



ముందడుగు ముంబాయి: దేశంలో నిరుద్యోగ తీవ్రత పెరుగుతూ ఉంది. ముంబయి ఎయిర్‌పోర్టులో నిర్వహించిన ఎయిర్ ఇండియా రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌కు నిరుద్యోగులు వేలాది మంది తరలివచ్చారు. 2,216 ఖాళీలను భర్తీ చేసేందుకు ముంబయి ఎయిర్‌పోర్టులో మంగళవారం ఎయిర్ ఇండియా రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించింది. దీనికి నిరుద్యోగులు భారీగా తరలివచ్చారు. కౌంటర్ల వద్ద తమ పత్రాలు సమర్పించేందుకు వారంతా మిగతా 2లో




## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్

**తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం**

ముందడుగు ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, విక్రమ్ చౌదరి.. సీబీఐ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీపీ సింగ్ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై మిగతా 2లో

ముందడుగు
గురువారం, 18-7-2024, హైదరాబాద్

# నిరుద్యోగులకు నెల నెలా ఆర్థిక సాయం

లాడ్లా భాయ్ యోజన పేరుతో సరికొత్త పథకం ▪ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రకటన

ముందడుగు మహారాష్ట్ర: రాష్ట్రంలో నిరుద్యోగులకు తొలి ఏకాదశి సందర్భంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే లాడ్లా భాయ్ యోజన పేరుతో సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. అర్హులైన యువకులకు నెల నెలా అకౌంట్లలో డబ్బులు జమ చేయనున్నట్లు ప్రకటించారు. మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలకు శుభవార్త చెబుతోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే బాలికలకు, మహిళలకు నెల నెలా అకౌంట్లలో డబ్బులు వేస్తోంది. ఇప్పుడు పురుషులకు కూడా ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించింది. మహారాష్ట్రలోని పండార్‌పూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం ఏక్‌నాథ్ షిండే ఈ ప్రకటన చేశారు. అయితే అర్హతలను బట్టి డబ్బు చెల్లింపులు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. లాడ్లా భాయ్ యోజన పథకంలో



భాగంగా 12వ తరగతి పూర్తి చేసిన వారికి నెలకు రూ.6 వేలు, డిప్లొమా పూర్తి చేసిన యువకులకు నెలకు రూ.8 వేలు, అదేవిధంగా డిగ్రీ పూర్తి చేసిన యువకుల అకౌంట్లలోకి నెలకు రూ.10 వేలు జమ చేయనున్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించనున్నట్లు సీఎం వెల్లడించారు. ప్రస్తుతం మహారాష్ట్రలో షిండే శివసేన, బీజేపీ, అజిత్ పవార్ ఎన్సీపీ ఈ 3 పార్టీలు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ప్రతిపక్షంలో కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే శివసేన, శరద్ పవార్ ఎన్సీపీలు కలిపి కూటమిలో ఉన్నాయి.

# 2000 ఉద్యోగాలకు 25 వేల నిరుద్యోగులు

(మొదటిపేజీ తరువాయి)

ఒకరినొకరు తోసుకోవడం కనిపించింది. ఆహారం, నీరు అందక పలువురు ఇబ్బంది పడ్డారు. కొందరు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఆ ఉద్యోగంలో చేరినవారు విమానం నుంచి లగేజీ దించడం, ఎక్కించడంతోపాటు బ్యాగేజీ బెల్టులను చూసుకోవాలి. ఒక్కో ఎయిర్‌క్రాఫ్ట్‌లో లగేజీ, కార్గోను చూసుకునేందుకు ఐదుగురు లోడర్స్ అవసరం ఉంటుంది. వారికి నెలకు రూ.20వేల నుంచి 25 వేలకు వేతనం అందిస్తారు. ఓవర్‌టైమ్ చేసి చాలామంది రూ.30వేల వరకు సంపాదిస్తుంటారు. ఈ ఉద్యోగానికి కనీస విద్యార్హతలు ఉంటే సరిపోతుంది కానీ, అభ్యర్థులు శారీరకంగా దృఢంగా ఉండటం తప్పనిసరి. ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునేందుకు కొందరు 400 కి.మీ. ప్రయాణించి రావడం గమనార్హం.

వారిలో పోస్టు గ్రాడ్యుయేషన్, డిగ్రీ పూర్తి చేసినవారు కూడా ఉన్నారు. ఉన్నత చదువులు చదివినా ఇప్పటివరకు ఉద్యోగం లభించనివారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడం కోసం వచ్చారు. మరికొందరు రాజస్థాన్ నుంచి వచ్చినవారు ఉన్నారు. ఇదిలాఉంటే.. గుజరాత్‌లోని అంక్లేశ్వర్‌లో కొద్దిరోజుల క్రితం ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఇంటర్వ్యూకు వచ్చిన ఉద్యోగార్థుల రద్దీ ఎక్కువై ఒకరినొకరు తోసుకున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి.

# ఒలింపిక్స్‌కు భారత్ నుంచి 117 మంది అథ్లెట్లు

- అథ్లెట్లతోపాటు 140 మంది సహాయక సిబ్బంది
- పారిస్ వేదికగా ఈనెల 26 నుంచి ప్రారంభం

ముందడుగు జాతీయం: ప్రపంచ విశ్వ క్రీడాసంబరం ఒలింపిక్స్ ఈనెల 26 నుంచే ప్రారంభం కానుంది. పారిస్ వేదికగా అంగరంగ వైభవంగా క్రీడలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈసారి భారత్ 117 మంది అథ్లెట్లను ఒలింపిక్స్‌కు పంపుతోంది. ఇందుకు సంబంధించిన జాబితాకు కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ జాబితాలో మహిళా షాట్‌పుటర్ అభా కతువా పేరు లేకపోవడం గమనార్హం. ప్రపంచ ర్యాంకింగ్స్ కోటాలో ఆమె పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఆమె పేరును ఎందుకు తొలగించారనే దానిపై స్పష్టత లేదు. అథ్లెట్లతోపాటు 140 మంది సహాయక సిబ్బంది, అధికారుల బృందం కూడా పారిస్‌కు వెళ్లనుంది. ఇందులో 72 మంది ఖర్చులను ప్రభుత్వం భరించనుంది. నిబంధనల ప్రకారం సహాయక సిబ్బంది సంఖ్య 67 మించకూడదు. దీంతో ఐదుగురు వైద్య బృందం, సహాయక సిబ్బంది 67 మందికి ప్రభుత్వం ఖర్చులు భరించనుంది. భారత అథ్లెటిక్స్ బృందంలో




29 మంది ఉండగా 11 మహిళ, 18 మంది పురుష క్రీడాకారులు ఉన్నారు. షూటింగ్ టీమ్‌లో 21, హాకీ జట్టులో 19 మంది ఉన్నారు. టేబుల్ టెన్నిస్ (8), బ్యాడ్మింటన్ (7), రెజ్లింగ్ (6), ఆర్చరీ (6), బాక్సింగ్ (6), గోల్ఫ్ (4), టెన్నిస్ (3), స్విమ్మింగ్ (2), సెయిలింగ్ (2), ఈక్వెస్ట్రియన్, జూడో, రోయింగ్, వెయింట్ లిఫ్టింగ్ విభాగంలో ఒక్కొక్కరు పోటీపడుతున్నారు.

### ఢిల్లీ హైకోర్టును

# ఆశ్రయించిన కేజ్రీవాల్

(మొదటిపేజీ తరువాయి)

ఈ నెల 29న హైకోర్టు విచారణ జరుపనున్నది. మద్యం పాలసీ కేసులో ఇప్పటికే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్‌ను సీబీఐ జూన్ 26న అరెస్టు చేసింది. అదే నెల 20న ట్రయల్ కోర్టు ఆయనకు రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసిన విషయం తెలిసిందే. ట్రయల్ కోర్టు నిర్ణయంపై ఈడీ హైకోర్టును ఆశ్రయించగా బెయిల్‌పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత సీబీఐ ఆయనను జైలులో అరెస్టు చేసింది. అనంతరం మూడురోజుల పాటు కస్టడీకి తీసుకున్నది. తనను సీబీఐ అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా కోర్టు ఇరువర్గాల వాదనలు విని తీర్పును రిజర్వ్ చేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై 29న వాదనలు `సుప్రీంకోర్టు ఢిల్లీ ముఖ్యమంత్రికి ఇటీవల బెయిల్‌ను మంజూరు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన సీబీఐ కేసులో జ్యుడీషియల్ కస్టడీపై తిహార్ జైలులో ఉన్నారు.

# ఈ దేశంలో హవాయ్ చెప్పుల ధర అక్షరాల లక్ష రూపాయలు




ముందడుగు డెస్క్: ఇండియాలో హవాయ్ చెప్పులు చాలా తక్కువ ధరకే లభిస్తాయి. కానీ సౌదీ అరేబియాలో ఈ హవాయ్ చెప్పులు లక్ష రూపాయలకు అమ్ముతున్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, సౌదీ అరేబియాలో హవాయి చెప్పులను ట్రే పైన గాజు షెల్ఫ్‌లో నగలుగా ఉంచుతారు. దీని ధర చాలా ఎక్కువగా ఉంది. బహుశా ఎవరైనా దీనిని కొనుగోలు చేసే ముందు కనీసం 100 సార్లు ఆలోచిస్తారు. ఆన్‌లైన్ షాపింగ్ వెబ్సైట్ అమెజాన్‌లో లఖానీ కంపెనీకి చెందిన వైట్-బ్లూ హవాయి చప్పల్ రూ.259కు లభిస్తుంది. లఖానీ కంపెనీకి చెందిన చెప్పులు రూ.369 ఉండగా సౌదీ అరేబియాలో ఈ చెప్పులు లక్ష రూపాయలకు పైగానే అమ్ముడవుతున్నాయి. తాజాగా ట్విట్టర్ యూజర్ @rishibagree ఈ చెప్పులకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియోలో ఓ విక్రేత గాజు షెల్ఫ్ నుంచి చెప్పులను తొలగిస్తూ కనిపించాడు. అప్పుడు అతను చెప్పులను కస్టమర్ ముందు ఉంచుతాడు. దీని ధర 4500 రియాళ్లకు దగ్గరగా ఉంది. ప్రస్తుతం ఈ ఫోటోలు చూసిన చాలా మంది కామెంట్లు మరియు వారి ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. భారతీయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ చెప్పులను భారత్ నుంచి 100 రూపాయలకు కొనుగోలు చేసి సౌదీ అరేబియాలో 4500 రియాల్స్‌కు విక్రయించాలని ఒకరు కోరారు. బాత్రూంకు వెళ్లడానికి ఈ చెప్పులు వాడుతున్నానని ఒకరు చెప్పారు. ఇది చూసిన తర్వాత మరుసటి రోజు నుంచి రిలాక్సో షేర్లు ఆకాశాన్నంటుతున్నాయని ఒకరు చెప్పారు.

ముందడుగు
గురువారం, 18-7-2024, హైదరాబాద్

# రాగల ఐదు రోజుల్లో తెలంగాణలో భారీ వర్షాలు

## హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటన

ముందడుగు హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రంలో రాగల ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షా లు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. బుధవారం కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షా లు పడుతాయని తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ గంటలకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. మంగళవారం దక్షిణ ఛత్తీస్‌గఢ్ పరిసర విదర్భ ప్రాంతంలో కేంద్రీకృతమైన అల్పపీడన ప్రాంతం బుధవారం



బలహీనపడినట్లు తెలిపింది. రుతుపవన ద్రోణి బుధవారం జైసాల్మయిర్, కోట, గుణ, కళింగపట్నం తూర్పు ప్రాంతం గుండా మధ్య బంగాళాఖాతం వరకు పయనిస్తూ సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో కొనసాగుతున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. మరో అల్పపీడనం ఈ నెల 19న పశ్చిమ మధ్య దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.



# యువతితో బస్ కండక్టర్ అసభ్య ప్రవర్తన

## కండక్టర్‌ను అరెస్టు చేసి రిమాండ్ తరలింపు

ముందడుగు హైదరాబాద్:

ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్న ఓ యువతిపై బస్ కండక్టర్ అసభ్యంగా ప్రవర్తించారు. ఈ ఘటనపై ఆర్టీసీ బస్ కండక్టర్‌ను రాయదుర్గం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఫరూఖ్‌నగర్ డిపోకు చెందిన బస్సులో పుప్పాలగూడ నుంచి హియాయత్‌నగర్‌కు ప్రయాణిస్తున్న యువతితో బస్సు కండక్టర్ మణికొండ వద్ద అసభ్యంగా ప్రవర్తించాడు. ప్రయాణ సమయంలో ఒక కండక్టర్ తనతో ప్రవర్తించిన తీరు సరిగా లేదని యువతి సామాజిక మాధ్యమంలో పోస్టు చేసింది. దీనిపై స్పందించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించారు. విచారణ అనంతరం కండక్టర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి రాయదుర్గం సీఐ వెంకన్న మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కండక్టర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు చెప్పారు. అనంతరం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

# బీఎండబ్ల్యూ కారుపై సుప్రీంకోర్టులో ఫిర్యాదు

## రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశం

ముందడుగు జాతీయం:

బీఎండబ్ల్యూ కారు లగ్జరీ, ఖరీదైన కార్లలో ముందు వరుసలో ఉంటుంది. ఇండియాలో కూడా బీఎమ్‌డబ్ల్యూ కార్లకు మంచి డిమాండ్ ఉంది. బీఎండబ్ల్యూ కారు కొన్న కస్టమర్ తనకు సరిగ్గా పనిచేయని కారును ఇచ్చారని బిఎండబ్ల్యూ కారుపై కన్స్యూమర్ కోర్టులో ఫిర్యాదు చేశాడు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తర్వాత ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు ఇప్పడు కస్టమర్‌కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. సెప్టెంబర్ 25, 2009న ఓ హైదరాబాద్ కస్టమర్ బిఎండబ్ల్యూ 7 సిరీస్ కార్ కొన్నారు. 4 రోజుల తర్వాత ఓనరుకి కారు నడుపుతుండగా కారులో కొన్ని తీవ్రమైన సమస్యలు కనిపించాయి. ఆ సమయంలో కారు సర్వీస్ సిబ్బంది కారును చెక్ చేశారు. తరువాత నవంబర్ 13, 2009న అదే సమస్య మళ్లీ ఎదురైంది.



దీంతో తనకు నాసిరకం కారు ఇచ్చారని మనస్తాపం చెందారు కస్టమర్. చివరికి నవంబర్ 16, 2009న కార్ ఓనర్ బిఎండబ్ల్యూపై ఫిర్యాదు చేయాగా.. 2012లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బీఎండబ్ల్యూపై ఉన్న క్రిమినల్ కేసును కొట్టేసింది. ఇది మాత్రమే కాదు.. నాసిరకం కారు ఇచ్చినందున కొత్త బీఎమ్‌డబ్ల్యూ కారు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. దీనికి బీఎమ్‌డబ్ల్యూ డీలర్ కూడా అంగీకరించాడు. అయితే హైకోర్టు ఆదేశాలను అంగీకరించేందుకు కస్టమర్ ఒప్పుకోలేదు. ఆ విధంగా బిఎండబ్ల్యూ కార్ డీలర్‌కి అతని లాయర్ ద్వారా నోటీసు అందింది. కస్టమర్ సుప్రీంకోర్టులో సవాలు చేస్తూ కారు కొనేటప్పుడు ఇచ్చిన మొత్తాన్ని వడ్డీతో సహా తిరిగి ఇవ్వాలని కోరారు. దీంతో ఈ కేసు సుప్రీంకోర్టుకు చేరింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఇప్పడు కస్టమర్ కి అనుకూలంగా తీర్పునిస్తూ రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.



# పోలీస్ స్టేషన్‌లో తల్లికి నిప్పంటించిన కొడుకు

## తల్లి కాలుతుంటే మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేశాడు

ముందడుగు ఉత్తరప్రదేశ్:

ఆస్తి తగాదాల కారణంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తల్లికి కొడుకు నిప్పంటించాడు. షాకైన పోలీసులు మంటలు ఆర్పి ఆమెను కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే తీవ్రంగా కాలిన గాయాలైన ఆ మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లో ఈ సంఘటన జరిగింది. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో భూమి వివాదం నేపథ్యంలో ఒక కుటుంబం ఖైర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. ఒక మహిళ, ఆమె కొడుకు ఒక పక్కకు వెళ్లారు. ఆ మహిళ తన ఒంటిపై పెట్రోల్ పోసుకుంది. లైటర్‌తో నిప్పంటించుకుంటానని బెదిరించింది. పోలీసులు ఆ మహిళ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ఆమె చేతిలోని లైటర్‌ను లాక్కోగా అది కింద పడింది. అయితే మొబైల్ ఫోన్‌లో వీడియో రికార్డ్ చేస్తున్న మహిళ కుమారుడు వెంటనే కింద పడిన లైటర్ తీసుకున్నాడు. ఆ లైటర్‌తో తన తల్లికి నిప్పంటించాడు. మంటల్లో ఆమె కాలుతుండటాన్ని మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేశాడు. మరోవైపు ఇది చూసి పోలీసులు షాక్ అయ్యారు. మంటల్లో కాలుతున్న ఆ మహిళను కాపాడేందుకు ప్రయత్నించారు. గోనె సంచులు కప్పి, మట్టి చల్లి మంటలు ఆర్పివేశారు. 40 శాతం కాలిన గాయాలైన ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆ మహిళ మరణించింది.

ముందడుగు
గురువారం,
18-7-2024,
హైదరాబాద్

# ఇన్‌స్టాగ్రామ్‌లో భర్తకు విడాకులు

- దుబాయ్ యువరాణి షైకా మహ్రా సంచలన నిర్ణయం
- వెంటనే ఒకరినొకరు బ్లాక్ చేసుకున్నారని సమాచారం




ముందడుగు డెస్క్:
ఒకరినొకరు నచ్చకుంటే విడాకులు తీసుకోవడం మామూలే. కాని దుబాయ్ యువరాణి షైకా మహ్రా మొహమ్మద్ రషీద్ అల్ మక్తూమ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన భర్త షేక్ మనా బిన్ మొహమ్మద్ అల్ మక్తూమ్‌తో విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ దంపతులకు తొలి సంతానం కలిగిన రెండు నెలలకే ఈ ప్రకటన రావడం గమనార్హం. అయితే, ఈ విషయాన్ని ఆమె సామాజిక మాధ్యమం వేదికగా ప్రకటించడం ఆశ్చర్యానికి గురిచేసింది. ''ప్రియమైన భర్తకు.. మీరు ఇతరుల సహచర్యం కోరుకున్నందున మీతో విడాకులు తీసుకోవాలని నిశ్చయించుకున్నా. 'ఐ డైవర్స్ యూ'. టేక్ కేర్.. మీ మాజీ భార్య'' అని షైకా మహ్రా ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నారు. ఇదే సమయంలో దంపతులిద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేయడం, వారు కలిసి దిగిన ఫొటోలను డిలీట్ చేయడంతో ఈ వార్త వైరల్‌గా మారింది. సోషల్ మీడియాలో ఒకరినొకరు బ్లాక్ చేసుకున్నారని కొందరు.. షైకా మహ్రా అకౌంట్ హ్యాక్ అయ్యిందని మరికొందరు చర్చించుకుంటున్నారు. పలువురు నెటిజన్లు మాత్రం సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని మహ్రాపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఆధార్ నంబర్‌తో డబ్బులు కాజేస్తున్నారు

## కొత్త పద్ధతిలో సైబర్ నేరగాళ్లు మోసాలు

ముందడుగు క్రైం:
సైబర్ నేరగాళ్లు ఇటీవల ఓ కొత్త పద్ధతిలో సైబర్ నేరగాళ్లు మోసాలకు తెర తీశారు. డివైజ్ లను హ్యాక్ చేయడం ద్వారా ప్రజల బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా లా ఎన్ ఫోర్స్ మెంట్ ఏజెన్సీలు సైబర్ నేరాలను అడ్డుకునేందుకు గట్టి నిఘా పెంచాయి. అంతే రేంజ్ లో సైబర్ నేరగాళ్లు కూడా తమ క్రిమినల్ బుర్రలకు పదును పెడుతు న్నారు. హ్యాకర్లు AePS ను ఉపయోగించి ప్రజలను బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. AEPS సర్వీసులను ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టగా ఈ సర్వీస్ ను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారు. అసలు AePS అంటే ఏంటీ.. దీని ద్వారా సైబర్ నేరగాళ్లు ఎలా బ్యాంకు ఖాతాలను కొల్లగొడుతున్నారో తెలుసుకుందాం.




### AePS అంటే ఏంది?

AePS అంటే ఆధార్ కార్డు ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్.. దీని ద్వారా ఆధార్ కార్డు వినియోగం, బయోమెట్రిక్ పద్ధతులను వినియోగించి బ్యాంకు ఖాతాలను డబ్బు విత్ డ్రా చేసుకోవచ్చు. ఎవరైతే బ్యాంకు ఖాతాలకు ఆధార్ కార్డు లింకప్ చేస్తారో వారి వివరాలు AePS ద్వారా అందుబాటులో ఉంటాయి. దీని ద్వారా చెక్ బుక్, ఏటీఎం కార్డు లేకుండానే డబ్బు విత్ డ్రా చేసుకోవచ్చు. అయితే ఈ నగదు బదిలీలను రిజర్వ్ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని పరిమితులను విధించడంతో కొంత వరకు కస్టమర్లు మేలు జరుగుతుంది.

### AePS ద్వారా ఎలా మోసం చేస్తారంటే..

AePs ను ఉపయోగించడం ద్వారా ఖాతాదారుల సమాచారాన్ని దొంగిలించి.. దాని ద్వారా కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తారు. మొదట ఫ్రాడ్ స్టర్లు.. ప్రభుత్వ కార్యాలయనుంచి భూములకు సంబందించిన అన్ని డాక్యుమెంట్లు సేకరిస్తారు. ఇది ప్రజల ఫింగర్ ఫ్రింట్ లను కలిగి ఉంటాయి. బయోమెట్రిక్ వెరిఫికేషన్ కొరకు దొంగిలించిన డాక్యుమెంట్ల నుంచి వేలిముద్రలను సేకరిస్తారు. ఆధారు కార్డు నంబర్, బయోమెట్రిక్ వివరాలు తెలుసుకొని బ్యాంక్ ఖాతాలనుంచి సులభంగా నగదు దొంగిలిస్తారు.

### ఏ విధంగా సైబర్ క్రైం నుంచి రక్షించుకోవాలంటే..

AePS ద్వారా సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలంటే.. వినియోగదారులు ఖచ్చితంగా తమ ఆధార్ కార్డును భద్రంగా .. సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా దాచుకోవాలి. దీని ద్వారా డేటా స్టీల్ కాకుండా జాగ్రత పడవచ్చు. మాస్క్ చేసిన ఆధార్ కార్డును వినియోగించాలి లేదా ఒరిజినల్ ఆధార్ కార్డుకు బదులుగా.. వెర్చువల్ ఐడీ కార్డు నంబరును వినియోగించాలి. UIDAI వెబ్ సైట్ లోకి వెళ్లి మాస్క్ చేయబడిన ఆధార్ కార్డు లేదా VID నంబర్ గల ఆధార్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవాలి. దీనికోసం ఆధార్ కార్డు నంబరు, లింక్ చేయబడిన మొబైల్ నంబరు ఇవ్వాల్సి ఉంటుంది.

# రెండు ప్రత్యేక జోడింపులను ఆవిష్కరించిన కెనాన్ ఇండియా

ముందడుగు హైదరాబాద్:
డిజిటల్ ఇమేజింగ్ సొల్యూ షన్స్ లో అగ్రగామి సంస్థ కెనాన్ ఇండియా, నేడు తన EOS R సిరీస్‌కి రెండు ప్రత్యేక జోడింపులను ఆవిష్కరించింది. EOS R1 అనేది మీడియా, వీడియో ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్‌లతో పాటు తీవ్రమైన షూటిం గ్ పరిస్థితుల్లోనూ నిర్ణయాత్మక క్షణాన్ని క్యాప్చర్ చేయాల్సిన యాక్షన్ జానర్ ఫోటోగ్రాఫర్‌లను లక్ష్యంగా చేసుకుని కంపెనీ విడుదల చేసిన మొదటి ఫ్లాగ్‌షిప్ EOS R సిస్టమ్ కెమెరా. తన శక్తివంతమైన కొత్త ఇమేజ్ ప్రాసెసిం గ్, ఆటో ఫోకస్ సిస్టమ్‌లతో, ఈ కెమెరా సరికొత్త ప్రమాణాలను సెట్ చేస్తూ, డిజిటల్ యుగంలో వేగానికి సరికొత్త అర్థం చెబుతుంది. సీఓఓ, కెనాన్ మార్కె టిం గ్ ఆసియా, అధ్య క్షుడు మరియు సీఈఓ కెనాన్ సింగపూర్ టైగర్ ఇషి




మాట్లాడుతూ, “సాంకేతిక పురోగతి, సృ జనాత్మక ఆవిష్కరణలకు డైనమిక్ కేంద్రంగా భారతదేశం ఇప్పటికే తనను తాను నిరూపించుకుంది. భారతదేశం ఆసియాలో అత్యు త్తమ పనితీరు కనబరుస్తున్న మార్కె ట్‌లలో ఒకటిగా ఉన్నం దున, ఈ ఏడాది మాకు ఒక మైలురాయిగా మార్చ డానికి ఈ ప్రయోగం గణనీయంగా దోహదపడుతుం దని నేను విశ్వ సిస్తున్నాను” అని పేర్కొన్నా రు.

# బిజినెస్‌ల కోసం మెటా వెరిఫైడ్ సబ్‌స్క్రిప్షన్‌ను ప్రారంభించిన మెటా

ముందడుగు హైదరాబాద్:
మెటా ఇప్పుడు భారతదేశంలో ఫేస్‌బుక్ మరియు ఇన్‌స్టాగ్రామ్‌లో బిజినెస్‌ల కోసం కోసం మెటా వెరిఫైడ్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌లను పరిచయం చేసింది. వ్యాపారాలు తమ యాప్‌లలో తమ లక్ష్యాలను సాధించడంలో సహాయపడటానికి మెటా అత్యంత విలువైన సబ్‌స్క్రిప్షన్ టూల్‌కిట్‌ను ఎలా అందించగలదో తెలుసుకోవడానికి కంపెనీ గత సంవత్సరం వ్యాపారాల కోసం మెటా వెరిఫైడ్‌ని చిన్న పరీక్షను introduced. ఈ ఏడాది ప్రారంభంలో, మెటా కూడా ప్రారంభ పరీక్షను ఒక సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ నుంచి నాలుగుకి విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. గత నెలలో కంపెనీ తన Conversations సదస్సులోప్రకటించిన బిజినెస్‌ల కోసం మెటా వెరిఫైడ్‌ను వాట్సప్‌లో అందుబాటులోకి తీసుకువచ్చి, దాన్ని అనుసరిస్తోంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో విస్తరించిన మెటా వెరిఫైడ్ బిజినెస్ ఆఫర్‌లో వెరిఫైడ్ బ్యాడ్జ్‌తో పాటు మెరుగుపరచిన ఖాతా మద్దతు, నకిలీ వ్యక్తుల నుంచి రక్షణ, డిస్కవరీ మరియు కనెక్షన్‌కి మద్దతిచ్చే అదనపు ఫీచర్లు ఉన్నాయి. ఈ ఫీచర్‌లన్నీ

Meta

కలిసి మెటా యాప్‌లలో అనేక రకాల వ్యాపార అవసరాలు, కార్యకలాపాలను వృద్ధి చేస్తూ, మద్దతునిచ్చే అవకాశాన్ని వ్యాపారాలకు అందిస్తాయి.


ముందడుగు
గురువారం, 18-7-2024, హైదరాబాద్




# శివకార్తికేయన్ థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్.. అమరన్ రిలీజ్ లుక్ వైరల్

కోలీవుడ్‌లో వరుస సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ యాక్టర్లలో ఒకరు శివకార్తికేయన్. బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన శివకార్తికేయన్ కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ చిత్రాల్లో ఒకటి SK21. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ అమరన్ టైటిల్‌తో తెరకెక్కుతోంది. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం సస్పెన్స్ వార్తేంటో క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్.

చాలా మంది మూవీ లవర్స్ ఊహించినట్టుగానే అమరన్ విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చారు. హీరోగా కనిపించని వ్యక్తి.. మేజర్ ముకుంద్ వరదరాజన్ స్ఫూర్తితో ఈ దీపావళిని జరుపుకుందాం. అక్టోబర్ 31న అమరన్ ప్రేక్షకుల ముందుకు వస్తోంది అంటూ ట్వీట్ చేశారు మేకర్స్. శివకార్తికేయన్ రక్తపు మరకలతో కనిపిస్తుండగా.. బ్యాక్ డ్రాప్‌లో జాతీయ జెండాను చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విశ్వరూపం ఫేం రాహుల్ బోస్ (RahulBose) విలన్‌గా నటిస్తున్నాడు. కథానుగుణంగా కశ్మీర్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించింది అమరన్ టీం. కశ్మీర్‌లో 75 రోజులపాటు అమరన్ లాంగ్ షెడ్యూల్ పూర్తి చేశారు. ఇప్పటికే ఎస్‌కే 21 కశ్మీర్ షూటింగ్ లొకేషన్‌లో సాయిపల్లవి, శివకార్తికేయన్ దిగిన ఫొటోలు నెటిజన్లను ఇంప్రెస్ చేస్తున్నాయి. మరోవైపు సినిమా కోసం గైడ్ చేసిన రియల్ హీరోలు ఇండియన్ మిలటరీ జవాన్లకు ధన్యవాదాలు తెలియజేస్తూ అమరన్ టీం రిలీజ్ చేసిన వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది.



# రూ.1000 కోట్లు ప్రభాస్‌కు నార్మల్ కావచ్చు.. నాకు చాలా స్పెషల్ : అమితాబ్ బచ్చన్

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి' బాక్సాఫీస్ వద్ద తన జైత్రయాత్రను ఇంకా కొనసాగిస్తుంది. తాజాగా ఈ చిత్రం రూ.1000 కోట్ల క్లబ్‌లో ఎంటర్ అయినట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమా కేవలం 17 రోజుల్లోనే రూ.1000 కోట్ల మార్క్ టచ్ చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వడం పట్ల ఇప్పటికే ప్రభాస్‌తో పాటు దర్శకుడు నాగ్ అశ్విన్ సోషల్ మీడియా వేదికగా ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలావుంటే ఈ సినిమా ఇంత ఘన విజయం సాధించడంపై బిగ్ బీ అమితాబ్ వీడియో రూపంలో ఆనందం వ్యక్తంచేశారు. 'కల్కి' ఇంతటి ఘన విజయం సాధించడం ఆనందంగా ఉంది. ఈ విజయంలో భాగమైన వారందరికీ ధన్యవాదాలు. ఒక మూవీ రూ.1000 కోట్లు సాధించడం అనేది ప్రభాస్‌కు సాధరణ విషయం అవ్వవచ్చు. కానీ నాకు ఇదే మొదటిది. రూ.1000 కోట్ల మూవీలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. ఇప్పటివరకు ఈ సినిమాను 4 సార్లు చూశాను. కల్కి నుంచి చాలా నేర్చుకున్నాను.. నాకు కావాల్సిన వాళ్లందరినీ థియేటర్‌కు పిలిపించుకుని మరి సినిమా చూపించాను. చాలా ఆనందంగా ఉంది అంటూ అమితాబ్ చెప్పుకొచ్చాడు.

# సంప్రదాయ చీరకట్టులో నివేదా థామస్.. 35 చిన్న కథ కాదు సరస్వతి గ్లింప్స్

కేరళకుట్టి నివేదా థామస్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న తాజా చిత్రం 35-చిన్న కథ కాదు. నందకిశోర్ (డెబ్యూ డైరెక్టర్) దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రియదర్శి, విశ్వదేవ్ ఇతర లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ సినిమాలో నివేదా థామస్ సరస్వతి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఆగస్టు 15న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా మేకర్స్ సరస్వతి పాత్రకు సంబంధించిన గ్లింప్స్ షేర్ చేశారు. నివేదా థామస్ సంప్రదాయక చీరకట్టులో తెలుగుదనం ఉట్టిపడే గృహిణిగా కనిపంచబోతున్నట్టు గ్లింప్స్‌తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. విలువే లేని సున్నా పక్కన ఒకటి వేస్తే పది.. 9 కన్నా పెద్దదని ఎట్లా చెప్తరు.. అంటూ నివేదా థామస్ అడిగే చిలిపి ప్రశ్నతో షురూ అయిన టీజర్‌తో సినిమా ఫన్నీ ఎలిమెంట్స్‌తో సరదాగా



సాగనున్నట్టు తెలియజేశాడు. తిరుపతి బ్యాక్‌డ్రాప్‌లో ఓ గ్రామంలోని చిన్న కుటుంబం చుట్టూ తిరిగే కథాంశంతో సినిమా సాగనుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రాన్ని సురేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రానా దగ్గుబాటి సమర్పిస్తుండగా.. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. తెలుగులో చివరగా శాకిని డాకిని సినిమాలో నటించింది నివేదా థామస్.